PHYSICAL SCIENCE SET-1 CLASS-10

# నిర్మాణాత్మక మూల్యాంకనము - 1

## అధ్యాయాలు - 1,2,3

**Name:………………………………….. Section:………… Roll No:………....    Max.Marks:20**

……………………………………………………………………………………………………………

**I. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు. 2 x 4 = 8 మా.**

**1)** ఒక పుటాకార దర్పణం యొక్క ప్రధాన అక్షం పై ప్రధాన నాభి మరియు వక్రతా కేంద్రం మధ్య ఒక వస్తువును ఉంచినపుడు దాని ప్రతిబింబం ఏ స్థానంలో ఏర్పడుతుంది? ప్రతిబింబ ధర్మాలు ఏమిటి? ప్రతిబింబం ఏర్పడే విధానాన్ని కిరణ చిత్రం ద్వారా సూచించండి.

**2)** మీ మిత్రునికి/మిత్రురాలికి రసాయన ద్వంద్వ వియోగం అనే అంశం గురించి కొన్ని సందేహాలు ఉన్నాయి. వాటిని నివృత్తి చేయుటకు మీరు ఎటువంటి ప్రయోగాలను చేసి చూపిస్తావు? వివరించండి.

**II. ఈ క్రింది ప్రశ్నలకు సంక్షిప్త రూపంలో సమాధానము వ్రాయండి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. 2 x 2 = 4 మా.**

**3)** నిజ జీవితంలో పుటాకార దర్పణం యొక్క ఉపయోగాలను తెల్పండి.

**4)** ఆక్సీకరణం మరియు క్షయకరణం ల మధ్య భేదాలను తెల్పండి. ఉదాహరణ ఇవ్వండి.

**III. ఈక్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానము వ్రాయండి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. 2 x 1 = 2 మా.**

**5)** దర్పణం యొక్క నాభ్యాంతరము మరియు వక్రతా వ్యాసార్ధముల మధ్య సంబంధమును తెల్పండి.

**6)** గుప్తోష్ణమును నిర్వచించండి.

**IV. సరియైన సమాధానమును ఎంపిక చేయండి. సమాధానమును కుండలీకరణము నందు ఉంచండి. 6 x 1 = 6 మా.**

**7)** మంచు కరిగినపుడు దాని ఉష్ణోగ్రత [ ]

**A.** స్థిరంగా ఉంటుంది **B.** పెరుగును

**C.** తగ్గును **D.** చెప్పలేము

**8)** గాలిలో తేలియాడే చిన్న నీటి బిందువులు [ ]

**A.** మిస్ట్ **B.** ఫాగ్ **C.** తుషారం **D.** మిస్ట్ / ఫాగ్

**9)** ఇత్తడి వీటి యొక్క మిశ్రమము [ ]

**A.** జింక్ + తగరం **B.** జింక్ + రాగి

**C.** తగరం + రాగి **D.** జింక్ + ఇనుము

**10)** $2Mg + O_2 \rightarrow 2MgO$ ఇది ఏ రకమైన రసాయన చర్య [ ]

**A.** సంయోగము **B.** వియోగము **C.** స్థానభ్రంశం **D.** ద్వంద్వ వియోగము

**11)** క్రింది వానిలో నుండి దర్పణ సూత్రమును ఎంపిక చేయండి. [ ]

**A.** $\frac{1}{f} + \frac{1}{v} = \frac{1}{u}$ **B.** $\frac{1}{u} - \frac{1}{v} = \frac{1}{f}$ **C.** $\frac{1}{u} + \frac{1}{v} = \frac{1}{f}$ **D.** $\frac{1}{u} + \frac{1}{v} + \frac{1}{f} = 1$

**12)** ఒక పుటాకార దర్పణం యొక్క ప్రధాన అక్షం పై వక్రతా కేంద్రం వద్ద ఒక వస్తువును ఉంచినపుడు దాని ప్రతిబింబం ఏర్పడు స్థానం……………………………… [ ]

**A.** అనంత దూరం వద్ద **B.** నాభి మరియు వక్రతా కేంద్రముల మధ్య

**C.** వక్రతా కేంద్రం వద్ద **D.** వక్రతా కేంద్రమునకు ఆవల

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com